# జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



కమ్మర్‌పల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఆర్మూర్‌లో...

- జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకుల నిరసనలు
- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం

మోర్తాడ్/మాక్లూర్/వేల్పూర్/ఆర్మూర్‌టౌన్, మార్చి14: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని అక్రమంగా సస్పెన్షన్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రకాశ్, నాయకులు చిన్నారెడ్డి, హరీశ్, మల్కాయి రాజన్న తదితరులు పాల్గొన్నారు. నందిపేట్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మాట్లాడుతూ జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదన్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోకపోతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, సీనియర్ నాయకుడు రాజన్న పాల్గొన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములు, భాగ్య, సత్యం, ప్రతాప్‌రెడ్డి, రవీందర్, రాము, నయీం, ప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, మహిపాల్, నరేందర్, దాస్, అశోక్, దత్తు, మహిపాల్ పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. పార్టీ నాయకులు సుక్కి సుధాకర్, అగ్గు క్రాంతి, నచ్చు చిన్నారెడ్డి, అల్లూరి గంగారెడ్డి, విజయ్, శేఖర్, మోహన్, హర్షద్, సైఫ్ పాల్గొన్నారు.

### మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తగదు

డిచ్‌పల్లి, మార్చి 14 : శాసనసభలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకు శాసనసభ నుంచి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం తగదని ధర్పల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. మండలంలోని బర్ధిపూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు అడిగితే మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడమేమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేసి శాసనసభలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బీఆర్‌ఎస్ నాయకులు శక్కరికొండ కృష్ణ, పద్మారావు, దాసు, లక్ష్మీనర్సయ్య, రమేశ్, లింగం, దీప, బుచ్చమ్మ, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో..

## యువకుడి అదృశ్యం



అశోక్

జక్రాన్‌పల్లి, మార్చి 14 : మండల కేంద్రానికి చెందిన నట్ట అశోక్ (28) అదృశ్యమైనట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన నట్ట అశోక్ ఈనెల 8న ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, ఆచూకీ లభించకపోవడంతో అతడి భార్య సృజన శుక్రవారం ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ ప్రసాద్

వినాయక్‌నగర్, మార్చి 14 : జిల్లాకేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట మోక్ష్ డ్రెస్సెస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌తోపాటు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, మార్కెట్‌కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రవీణ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మాసిస్ట్ లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**ఆరు నెలలుగా ఫార్మాసిస్ట్ లేకుండానే మందుల పంపిణీ..**



పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న ఫార్మాసిస్ట్ సీటు

రుద్రూర్, మార్చి 14 : రుద్రూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్ లేక సిబ్బంది మందులు పంపిణీ చేస్తున్నారు. దాదాపు ఆరు నెలల నుంచి ఫార్మాసిస్ట్ లేకుండానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పంపిణీ జరుగుతున్నది. కేవలం ఫార్మాసిస్ట్ మాత్రమే కాకుండా స్టాఫ్ నర్స్ పోస్టు కూడా ఖాళీగా ఉన్నది. ఫార్మాసిస్ట్‌తోపాటు స్టాఫ్ నర్స్ కూడా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. బోధన్ నుంచి ఫార్మాసిస్ట్ రుద్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వారంలో మూడు రోజులపాటు డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. రోగులు ఇబ్బంది పడకుండా ఫార్మాసిస్ట్ పోస్టు భర్తీ చేయాలని మండలవాసులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

- మరో ఆరుగురికి గాయాలు
- ప్యాసింజర్ ఆటోను వెనుక నుంచి ఢీకొన్న లారీ
- టేక్రియాల్ బైపాస్ వద్ద ఘటన • పండుగ పూట విషాదం

కామారెడ్డి రూరల్, మార్చి 14: ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా.. ఆరుగురికి గాయాలయ్యాయి. హోలీ పండుగ పూట విషాదం నింపిన ఈ ఘటన కామారెడ్డి మండలం టేక్రియాల్ బైపాస్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పలువురు ప్రయాణికులతో ఓ ఆటో కామారెడ్డి నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డికి వెళ్తున్నది. టేక్రియాల్ బైపాస్‌లోని పెట్రోల్ బంకు వద్దకు రాగానే నిజామాబాద్ వైపునకు వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొన్నది. దీంతో ఆటో బోల్తాపడి, డ్రైవర్‌తో సహా ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్‌కు చెందిన ఆటో డ్రైవర్ అంకం నరేందర్ (50) మృతిచెందాడు. కుప్రియాల్‌కు చెందిన ముగ్గురు, అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన ఇద్దరు, మోతెకు చెందిన ఒకరికి గాయాలు కాగా వారు కామారెడ్డి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.







ప్రమాదంలో బోల్తాపడిన ఆటో, ప్రమాదానికి కారణమైన లారీ

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష



దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చందూర్, మార్చి 14 : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నది. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## పెండ్లి చేయాలని ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

వినాయక్‌నగర్, మార్చి 14 : తనకు పెండ్లి చేయాలని ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బోర్గాం (పీ) గ్రామాకి చెందిన చిలుక రాజు (29) మున్సిపల్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సదరు యువకుడు తనకు పెండ్లి చేయాలని ఈనెల 11న తల్లిదండ్రులను అడిగాడు. ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పూర్తయ్యాక చేస్తామని చెప్పడంతో వారి మధ్య గొడవ జరిగింది. మనస్తాపం చెందిన రాజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అతడిని కుటుంబీకులు వెంటనే దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వంటగ్యాస్ లీకేజీతో కాలిన గాయాలతో మరొకరు..

వినాయకనగర్‌లో ఉండే కోట్ల అనంత్ అలియాస్ చాకలి అనంత్ (52) వాచ్‌మెన్‌గా పనిచేసేవాడు. ఈనెల 6న తన ఇంట్లో గ్యాస్ స్టవ్ వెలిగించగా గ్యాస్ లీకేజీ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంతో అనంత్‌కు కాలిన గాయాలు కాగా దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య ముత్తవ్వ ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌తెలిపారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ



ట్రోఫీ అందుకుంటున్న బర్ధిపూర్ గ్రామానికి చెందిన గరుడ –11 టీం

ధర్పల్లి, మార్చి 14 : మండలంలోని గోవింద్‌పల్లి గ్రామంలో గుగులోత్ తిరుపతి స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. టోర్నమెంట్‌లో మొత్తం 76 జట్లు పాల్గొనగా విజేతలుగా బర్ధిపూర్ గ్రామానికి చెందిన గరుడ –11 టీమ్ నిలువగా, దమ్మన్నపేట్ తండా జగదాంబ యూత్ రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ హాజరై నిర్వాహకులు సంజీవ్, ఆనంద్, గబ్బర్‌సింగ్‌ను అభినందించారు. విజేతలకు రూ.15 వేల నగదు, రన్నరప్‌కు రూ.7 వేల నగదు అందజేశారు. ధర్మన్నకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించగా, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ పరశురామ్‌కు లభించింది.



బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేస్తున్న నాయకులు



మోర్తాడ్‌లో కేక్‌కట్ చేస్తున బీఆర్‌ఎస్ నాయకులు

# ఘనంగా మాజీ మంత్రి వేముల పుట్టిన రోజు వేడుకలు

ఖలీల్‌వాడి/ మోర్తాడ్/ బాల్కొండ/ వేల్పూర్/ ఏర్గట్ల, మార్చి14: జిల్లావ్యాప్తంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కొత్తూర్ లక్ష్మారెడ్డి, సుజిత్‌సింగ్ ఠాకూర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నవీద్ ఇక్బాల్, కరిపె రాజు, శంకర్, అగ్గు సంతోష్, శంకర్, రాజు, రమేశ్, సంతోష్, కుమార్, సాదిక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలకేంద్రాల్లో మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను బీఆర్‌ఎస్ కార్యాలయాల వద్ద నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. మోర్తాడ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, బద్దం రవి, కల్లెం అశోక్, ప్రకాశ్, చిన్నారెడ్డి, హరీశ్, శ్రీనివాస్, బోగ ఆనంద్, ఏనుగు రాజేశ్వర్, సత్యనారాయణ, పర్స దేవన్న, దడివె నవీన్, సుభాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, నాయకులు దాసరి వెంకటేశ్, నాగభూషణం, రామరాజుగౌడ్, షాహీద్, సయ్యద్ ఫయాజ్‌అలీ, సాగర్‌యాదవ్, ప్రసాద్‌గౌడ్, మండల గంగారాం, సూరజ్‌రెడ్డి, ప్రసాద్‌రావు, కొండా అశోక్, గోవర్ధన్‌గౌడ్, రాజేశ్ పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఏర్గట్లలోని పార్టీ కార్యాలయంలో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.



జిల్లా కేంద్రంలో కేక్‌కట్ చేస్తున బీఆర్‌ఎస్ నాయకులు



కమ్మర్‌పల్లిలో ..



ఏర్గట్లలో ..



భీమ్‌గల్‌లో ..

**SRI SAI BABA TEMPLE**
**MADHAVANAGAR, NIZAMABAD (DIST)**
**E-PROCUREMENT TENDER NOTICE**
**Rc.No:07/ SSBT/ 2025**
**Dt:14-03-2025**
eProcurement tenders are invited for **SUPPLY OF PROVISIONS** for a period of one (1) Year i.e., from **01.04.2025 to 31.03.2026** as detailed in tender schedules of Sri Sai Baba Temple, Madhava nagar, Nizamabad.
For details visit the below **website: https://tender.telangana. gov.in**
For further details, you may contact the devasthanam authorities on phone no: **9440871026**
**Sd/- EXECUTIVE OFFICER**
**SRI SAI BABA TEMPLE,**
**MADHAVANAGAR, NIZAMABAD (DIST)**

## నేటి నుంచి ఒంటి పూట బడులు

రెంజల్, మార్చి 14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు శనివారం నుంచి ఒంటి పూట బడులు కొనసాగుతాయని ఎంఈవో కట్ట ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం 12. 30 గంటలకు అందజేస్తారని పేర్కొన్నారు. ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు పాఠశాలలు నడుస్తాయని తెలిపారు. పదో తరగతి ప్రత్యేక తరగతులు యాథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ చౌరస్తాలో సీఎం దిష్టి బొమ్మ దహనం

రెంజల్, మార్చి 14: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నుంచి ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను మండలంలోని సాటాపూర్ తెలంగాణ చౌరస్తా వద్ద శనివారం దహనం చేయనున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శేషగారి భూమారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



జిల్లాకేంద్రంలో హోలీ ఆడుతున్న యువతులు



బర్ధిపూర్ వద్ద హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ జగన్, బీఆర్‌ఎస్ నాయకులు

# ఘనంగా హోలీ

ఖలీల్‌వాడి/ మోర్తాడ్/ మాక్లూర్/ బోధన్‌రూరల్/ ఆర్మూర్‌టౌన్/నవీపేట/ ధర్పల్లి/ కోటగిరి/ జక్రాన్‌పల్లి/ రుద్రూర్, మార్చి14: హోలీ పండుగను జిల్లాలో శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. పలు చోట్ల బీఆర్‌ఎస్ నాయకులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.



నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల ఆలయంలో..



ఆర్మూర్‌లో..



జిల్లాకేంద్రంలో నృత్యం చేస్తున్న మహిళలు





కమ్మర్‌పల్లిలో బీఆర్‌ఎస్ నాయకులతో హోలీ ఆడుతున్న ఎస్సై



కోటగిరిలో ...



బోధన్ మండలం భవానిపేట్‌లో ..



మాక్లూర్ మండలం మానిక్‌బండార్‌లో ..



నవీపేటలో హోలీ ఆడుతున్న యువకులు



రుద్రూర్‌లో..